ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 25.10.2024 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. యుద్ధంతో సమస్యలు పరిష్కారం కావని భారత్ ఎల్లవేళలా నమ్ముతుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఈ రోజు ఢిల్లీలో భారత్- జర్మనీలు పలు ఒప్పందాలపై సంతకాలు చేశాయి.

2. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రెండు రోజుల పర్యటనకై ఈరోజు ఛత్తీస్ ఘఢ్ చేరుకున్నారు.

3. ఉత్పాదకతను బలోపేతం చేసేందుకు, పరిపాలనలను పెంచేందుకు కృత్రిమ మేధ సాధనాలను ఉపయోగించుకోవాలని కేంద్ర సమాచార ప్రసార సహాయమంత్రి డాక్టర్ ఎల్. మురగన్ అన్నారు.

4. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునేందుకు మన్ కీ బాత్ కార్యక్రమం ఎల్లుండి 27వ తేదీన ఉదయం ఆకాశవాణి ద్వారా ప్రసారమవుతుంది.

PRESIDENT VISIT:

రెండు రోజుల పర్యటనకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు ఛత్తీస్ ఘఢ్ చేరుకున్నారు. రాయ్ పూర్ లో ఎయిమ్స్ స్నాతకోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతాలలో జీవించే వారి సంక్షేమం కోసం ఆధునిక వైద్య సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగపడాలని కోరారు. నిరుపేద వర్గాలకు వైద్య సేవలు అందించడానికి ప్రాధాన్యత ఇవ్వాలని విద్యార్థులను కోరారు. గత దశాబ్ద కాలంలో దేశంలో విశ్వజనీన ఆరోగ్య రక్షణ కల్పించడానికి అనేక చర్యలు తీసుకున్నట్లు రాష్ట్రపతి చెప్పారు. కాగా, రాష్ట్రపతి ఈ మధ్యాహ్నం నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్

టెక్నాలజీ – NIT 14వ స్నాతకోత్సవంలో పాల్గొన్నారు. ఈ సాయంత్రం నయా రాయపూర్ లో జరిగే కార్యక్రమంలో 70 లక్షల మంది మహిళలకు మహాథారి వందన్ యోజన్ 9 వ విడత నిధులను ఆన్ లైన్ లో విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె లబ్దిదారులతో ముచ్చటిస్తారు.

**MURUGAN-AI:**

ఉత్పాదకతను బలోపేతం చేసేందుకు, పరిపాలనను పెంచేందుకు కృత్రిమ మేధ సాధనాలను ఉపయోగించుకోవాలని కేంద్ర సమాచార ప్రసార శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్ మురగన్ అన్నారు. కృత్రిమ మేధ శక్తితో కూడిన నిర్ణయాల ద్వారా ప్రభుత్వ ఉద్యోగులు తీవ్ర ప్రభావం చూపించే పరిపాలన రంగాలపై దృష్టి కేంద్రీకరించవచ్చని అన్నారు. సామాజిక మాధ్యమం ఉపయోగం, చలనచిత్ర విక్షణ మూల్యాంకనం, ఫొటో గ్రఫి నైపుణ్య పెంపుదల పై దృష్టి సారిస్తూ మూడు వెబినార్లను తమ మంత్రిత్వ శాఖ నిర్వహించిందని చెప్పారు. మంత్రి మురగన్ 2024 జాతీయ అభ్యాస వారోత్సవ బహుమతి ప్రధాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ.. ఈ విషయం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన ఐగాట్ ల్యాబ్ కు, అభ్యాస కేంద్రానికి ప్రారంభోత్సవం చేశారు.

RANJAN- ANIMAL CENSUS:

కేంద్రం ఈరోజు దేశంలో పశుఆరోగ్య భద్రతపై మహమ్మారి నిధి ప్రాజెక్టును, అలాగే 21వ పశుగణన కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ సందర్భంగా కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమల శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ మాట్లాడుతూ.. 2030 కల్లా పశువుల్లో పాద, నోటి రోగాలు, బ్రుసులోసిస్ ను నిర్మూలించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. విధాన రూపకల్పనలో పశుగణన అతిపెద్ద భూమిక పోషించగలదని ఇది పశువుల్లో రోగాలను తగ్గించకలుగుతుందని చెప్పారు. జీ20 మహమ్మారి నిధి ప్రాజెక్టు నుంచి పొందిన నిధులు పశువుల ఆస్పత్రుల అభివృద్ధి పెరుగుదలకు సహాయపడతాయని కేంద్రమంత్రి తెలిపారు.

## GOYAL-ASIA PACIFIC

జర్మనీ కచ్చితత్వ ఇంజినీరింగ్ ప్రయోజనాలతో కలిపి ఎదగగల భారత సామర్థ్యం వల్ల ప్రపంచానికి మేలు కలుగుతుందని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయుష్ గోయల్ అన్నారు. కొత్త ఢిల్లీలో ఈరోజు 18వ జర్మన్ బిజినేస్ ఆసియా పసిఫిక్ మహా సభను ప్రారంభించి మాట్లాడుతూ.. ఆధునిక ధోరణులను గుర్తించడంలో ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవడంలో ఈ మహాసభ కీలక పాత్ర పోషిస్తుందని గోయల్ అన్నారు. భారత- జర్మనీల సమ్మేళనం వల్ల కృత్రిమ మేధ ఉపయోగం నుంచి సెమీ కండక్టర్ల వరకు అసాధారణమైన వృద్ధి సాధించవచ్చని గోయల్ తెలిపారు. వాస్తవిక మార్పు పోరాటంపై గోయల్ మాట్లాడుతూ.. 2015ఐక్యరాజ్య సమితి వాతావరణ మార్పు మహాసభ నిర్ణయాలకు భారత్ కట్టుబడి ఉందని కేంద్రమంత్రి స్పష్టం చేశారు.

## EVN. JHARKHAND-NOMINATIONS:

జార్ఖండ్ శాసన సభ తొలి విడత ఎన్నికలకు నామినేషన్ల దాఖలు చేయడానికి గడువు ఈరోజుతో ముగిసింది. ఈ దశలో 43 నియోజకవర్గాలకు వచ్చే నెల 13 వ తేదీన పోలింగ్ జరగుతుంది. సరైఖేలా స్థానం నుంచి మాజీ ముఖ్యమంత్రి చంపై సోరెన్ నామినేషన్ దాఖలు చేయగా.. సిల్లి స్థానం నుంచి AJSU పార్టీ అధినేత సుదేశ్ కుమార్ మాథో నామినేషన్ దాఖలు చేశారు. ఛతర్ పుర్ శాసన సభ స్థానం నుంచి మాజీ మంత్రి రాధాకృష్ణ కిషోర్ నామినేషన్ వేశారు. గోమియా స్థానం నుంచి JMM అభ్యర్థిగా జోగేంద్ర ప్రసాద్ మాథో నామినేషన్ వేశారు. అక్టోబర్ 28వ తేదీన నామినేషన్ పరిశీలన జరుగుతోంది. ఈ నెల 30వ తేదీ వరకు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవచ్చు. కాగా, శాసనసభ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో చేపట్టిన తనిఖీల్లో అక్రమ సామాగ్రి, 27 కోట్ల రూపాయల అక్రమ నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘునకు సంబంధించిన 14 ఎఫ్ఐఆర్ లు నమోదయ్యాయి.

## ISRO – SOMNATH

అంతరిక్షంలో మానవ తయారీ వస్తువులను గమనించడం సవాల్ గా ఉందని అంతరిక్షం పట్ల అవగాహన కలిగి ఉండటం ప్రతి ఒక్కరికీ కీలకమని భారత అంతరిక్షం పరిశోధన సంస్థ ఛైర్మన్ డాక్టర్ సోమనాథ్ అన్నారు. కొత్త ఢిల్లీలో ఈరోజు 2024 చాణిక్య రక్షణ చర్చల సమావేశంలో డాక్టర్ సోమనాథ్ చేసిన ప్రత్యేక ప్రసంగంలో ఈ విషయం చెప్పారు. ముఖ్యంగా సమాచారం కోసం, భూ పరిశీలనల కోసం, అంతరిక్ష యాత్రల కోసం, అంతరిక్ష శాస్త్రం కోసం చేసే అంతరిక్ష ప్రయోగాల వల్ల లక్షలాది వస్తువులు అంతరిక్షంలో ఉన్నాయని అన్నారు. చంద్రమండలంపై, అంగారక గ్రహంపై తరుచూ మానవ అంతరిక్ష ప్రయోగాలు జరుగుతున్నందు వల్ల అవి రద్దీగా మారాయని సోమనాథ్ తెలిపారు.

## MANN KI BATH

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ, విదేశాలలోని ప్రజలతో తన మనసులోని ఆలోచనలను పంచుకునే మన్ కీ బాత్ కార్యక్రమం ఎల్లుండి .....27వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమవుతుంది. ప్రతి నెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో ఇది 115వ ఎపిసోడ్. కాగా, ఈ కార్యక్రమానికి ప్రజలు తమ ఆలోచనలు, సూచనలను టోల్ ఫ్రీ నంబర్ 1800-11-7800 ద్వారా పంపించవచ్చు. ప్రజలు తమ సలహాలు, సూచనలను నరేంద్ర మోదీ యాప్ లేదా MyGov ఓపెన్ ఫోరమ్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా పంపించవచ్చు. ఆదివారం ఉదయం ప్రధాన మంత్రి హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదాన్ని శ్రోతలు వినవచ్చు. మన్ కీ బాత్ ప్రసంగం తెలుగు అనువాదం తిరిగి ఆదివారం రాత్రి 8 గంటలకు పునఃప్రసారం అవుతుంది.

## KISHAN REDDY:

రాష్ట్ర ప్రభుత్వం కనుక పేదలకు నష్టం కలగకుండా మూసీ పునరుజ్జీవ పథకం చేపడితే.. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు కరసేవ చేస్తారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. మూసీ సుందరీకరణ ప్రాజెక్టు

నిర్వాసితులకు మద్దతుగా హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించిన మహా ధర్నా ముగింపు సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ.. పేదల హక్కుల కోసం భారతీయ జనతా పార్టీ అండగా నిలుస్తుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, మహిళలు, రైతులు, యువతకిచ్చిన హామీలను నెరవేర్చట్లేదని విమర్శించారు. మూసీ పునరుజ్జీవ పథకం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం చేసే పనులకు భారతీయ జనతా పార్టీ అడ్డుతగులుతుందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కిషన్ రెడ్డి విమర్శిస్తూ.. గతంలో ఆ పార్టీ పేదలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆరోపించారు.

EVE. CRICKET - IND NZ

పుణెలో భారత్ తో జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి న్యూజిలాండ్ తమ రెండో ఇన్నింగ్స్ లో 5 వికెట్లు నష్టపోయి 198 పరుగులు చేసింది. ఈ టెస్టులో న్యూజిలాండ్ 301 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది. కాగా, మొదటి ఇన్నింగ్స్ లో భారత్ 156 పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో న్యూజిలాండ్ కు 103 పరుగుల ఆధిక్యం లభించింది. బెంగళూరులో జరిగిన మొదటి టెస్టు మ్యాచ్ లో 8 వికెట్ల తేడాతో గెలిచిన న్యూజిలాండ్ ఈ పరంపరలో 1-0 ఆధిక్యంలో కొనసాగుతోంది.